క్లుప్తంగా

కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల దీక్షలు



దీక్షలు చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

తణుకు అర్బన్: ఆర్టీసీ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి బస్టాండ్ బయట నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 6వ రోజుకు చేరాయి. ఈసందర్భంగా ఆదివారం ఆర్టీసీ కార్మికు లు మాట్లాడుతూ పనిభారంతో కూడిన రెస్టాఫ్ డ్యూటీలు, కిలోమీటర్లు తగ్గించమని, ఇన్‌కమింగ్ టైంకూడా తగ్గించమని, డ్రైవర్ జి.రా మారావు అక్రమ సస్పెండ్‌ను ఎత్తివేయా లని నినాదాలుచేశారు. డ్రైవర్లు సీహెచ్‌జే కుమార్, ఎంఎస్ నారాయణ, ప్రసాద్, కండక్టర్ టి.శ్రీను, మెకానిక్ పీఎస్ బాబు పాల్గొన్నారని డిపో అధ్యక్షుడు సరిదే ఏసుబాబు, కార్యదర్శి సుబ్బారావు తెలిపారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

పెంటపాడు: పెంటపాడు మండలంలో పెంటపాడు, కె.పెంటపాడు గ్రామాల మధ్యలో పేకాట స్థావరాలపై పెంటపాడు పోలీసులు ఆదివారం దాడులు చేశారు. దీపావళి పురస్కరించుకొని పేకాడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.3,200 నగదును స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్సై స్వామి తెలిపారు. కాగా ఈ కేసులో అధికార పార్టీ నాయకులు ఉన్నట్లు సమాచారం. దీంతో కేసు నమోదు చేసేందుకు, ఈ వివరాలను చెప్పేందుకు పోలీసులు తాత్సారం చేశారు.

దీపావళిని తాకిన ధరాఘాతం



పువ్వుల దుకాణం



ప్రమిదలు కొనుగోలు చేస్తున్న మహిళలు

తాడేపల్లిగూడెం రూరల్: దీపావళి పండగకు ఈ ఏడాది ధరాఘాతం తప్పలేదు. పూజా సామగ్రి ధరలన్నీ ఆకాశాన్నంటాయి. చామంతి, బంతి పువ్వులు పావు కిలో రూ.70, తామర పువ్వు ఒక్కటీ రూ.30, కొబ్బరికాయలు రూ.25 నుంచి రూ.30, ప్రమిదలు డజను సాదా రూ.30 నుంచి రూ.50, డిజైన్ ప్రమిదలు రూ.40 నుంచి రూ.60 విక్రయించారు. సాధారణ రోజులతో పోలిస్తే ధరలు భారీగా పెరిగాయని కొనుగోలుదారులు వాపోతున్నారు. దీపావళి పండగను పురస్కరించుకుని తాడేపల్లిగూడెం పట్టణం సందడిగా కనిపించింది. ప్రమిదలు, పువ్వుల షాపులు కొనుగోలుదారులతో కిక్కిరిశాయి. ఏడాదికో సారి వచ్చే పండగ కావడంతో ధరలు పెరిగినా స్తోమతలో పూజా సామగ్రిని కొనుగోలు చేశారు. శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో 42.4 మిల్లీ మీటర్లు, పెంటపాడులో 16.8 మిల్లీ మీటర్లు నమోదైంది. కాగా ఆదివారం ఉదయం తుంపర వర్షం కురవగా, మధ్యాహ్నం నుంచి తెరిపినివ్వడంతో దీపావళి బాణసంచా వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం సేవలు అభినందనీయమని వ్యవసాయ అధికారి కానూరి పార్థసారథి అన్నారు. కడకట్ల జనత ఆసుపత్రి ఆవరణలో క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా పదం కుమార్ గుప్తా ఆర్థిక సహకారంతో నిడదవోలు రాజేశ్వరి రామకృష్ణ నేత్ర వైద్యశాల వారిచే ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 82 మందికి వైద్య పరీక్షలు చేశారు. 21 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించేందుకు నిర్ణయించారు. 11 మంది రోగులను మైనర్ ప్రొసీడింగ్స్ నిమిత్తం, 17 మంది ఆపరేషన్ల నిమిత్తం నిడదవోలు కంటి ఆసుపత్రికి తరలించారు. జనతా ఆసుపత్రి వైద్యులు ఎల్ఎస్‌వీ నాగేశ్వరరావు, అధ్యక్షుడు చిన్నం మణీంద్ర, సెక్రటరీ త్రిమూర్తులు, సుంకర శ్రీనివాస్, డాక్టర్ పృథ్వీరాజ్, మదన్మోహన్ అగర్వాల్, డీవీపీ విశ్వేశ్వరరావు, బాపయ్య శర్మ, ఆలపాటి పవన్ కుమార్ రాజా త్రినాథ్, చిక్కా వెంకటేశ్వరరావు, జగదీష్, సంపత్‌లు సేవలు అందించారు.

యాత్రా బస్సులను సద్వినియోగం చేసుకోవాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మిక క్షేత్ర దర్శిని ప్రత్యేక బస్సు యాత్రలను ప్రయాణికులు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డీఎం దానమ్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పంచారామ క్షేత్ర దర్శనానికి, అరుణాచల గిరి ప్రదక్షిణ దర్శిని, జనార్ధన క్షేత్రాలు, భద్రాచలం దర్శనం, ఏకాదశి రుద్రుల దర్శిని, శివ కేశవ దర్శిని, శబరిమాలై యాత్రలకు ప్రత్యేక బస్సులు తాడేపల్లిగూడెం డిపో నుంచి వివిధ రోజులలో తరలి వెళ్ళతాయని ఆమె తెలిపారు. అందుబాటు ధరలకు యాత్రలు ఉంటాయని వెల్లడించారు. మరన్ని వివరాలకు ఆర్టీసీ డీఎం కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

గూడెం అభివృద్ధికి 'కొట్టు' కృషి



తాడేపల్లిగూడెం అర్బన్: కొట్టు సత్యనారాయణ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బాలరాజేష్

తాడేపల్లిగూడెం అర్బన్: తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధికి కొట్టు సత్యనారాయణ కృషి ఎనలేనిదని వైఎస్సార్‌సీపీ శ్రేణులు వెల్లడించాయి. మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పుట్టిన రోజు వేడుకలను స్థానిక క్యాంపు కార్యాలయం వద్ద ఆదివారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో మాజీ మంత్రి కొట్టు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ట్రాఫిక్ సమస్యకు రెండో ఫ్లెక్టవర్ నిర్మాణం, హార్టికల్చర్ యూనివర్శిటీ, నన్నయ్య యూనివర్శిటీ కాంపస్, నియోజవర్గంలో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణంతో పాటు పట్టణంలోనూ, గ్రామాల్లోనూ ఇప్పటి వరకు సుమారు రూ.2 వేల కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహించారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మారినా ఆయన ఉపముఖ్యమంత్రిగా మంజూరు చేయించిన అభివృద్ధి పనులే కొనసాగుతున్నాయన్నారు. కొట్టు సత్యనారాయణ దైవ దర్శనానికి వెళ్లడంతో వేడుకలను ఆయన కుమారుడు బాలరాజేష్ చేతుల మీదుగా నిర్వహించారు. కార్యక్రమంలో కొలుకులూరి ధర్మరాజు, ముప్పిడి సంపత్ కుమార్, జద్దు హరిబాబు, కర్నాటి కన్నయ్య, వట్టి బుజ్జి, శిరిగినీడి విజయకృష్ణ, అరిగెల అభిషేక్, బొద్దాని శ్రీనివాస్, పత్సమట్ల సావిత్రి, పాట్ల ఏడుకొండలు, గార్లపాటి వీరకుమార్, కొరపాటి వెంకటేశ్వరరావు, షేక్‌నొషద్, నీలం భూషణం, సిర్రాపుశాంతకుమార్, కసుపూరి భాస్యరాచార్యులు, ఆరిమిల్లి రవి, చామన సూర్య చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం రూరల్: పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

పేదలకు దుప్పట్ల పంపిణీ

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని మాధవరం, మెట్ట ఉప్పరగూడెం గ్రామాల్లో ఆదివారం రాత్రి పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జద్దు హరిబాబు, నాయకులు తారమట్ల శ్రీనివాస్, గంధం బాబి, నరాల బోజియ్య, కుమ్మర పురుగు ఏసు, వెంపల భద్రరావు, ప్రత్తి రాజాబాబు, గరగ ఏసు, ప్రత్తి రంగయ్య, గోపిశెట్టి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి పుస్తకాలు చదవాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): జ్ఞాన సమపార్జనకు విద్యార్థి దశ నుంచి పుస్తకాలు చదవాలని, గ్రంథాలయా న్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవా లని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక గ్రేడ్–1 శాఖా గ్రంథాలయంలో అధికారి వి.శ్రీనివాసరావు అధ్యక్షతన ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమం నిర్వహించారు. భారతీయ వైద్య శాస్త్రానికి తొలి గురువు ధన్వంతరి జయంతిని ధన త్రయోదశిగా నిర్వహించారు. వక్తలు గరికపాటి బాపయ్య శర్మ మాట్లాడుతూ ప్రపంచంలోని జనులు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈవీఎం పాఠశాల విద్యార్థులు, రీడర్స్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు ఇంటి వద్ద వైద్య సేవలు



వృద్ధుడికి వైద్య సేవలందిస్తున్న డాక్టర్ హుస్సేన్ అహ్మద్

తణుకు అర్బన్: సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, నిసా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటికీ ఉచిత వైద్య కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇంటికే పరిమితమైన వృద్ధులకు ప్రముఖ నేత్ర వైద్యులు హుస్సేన్ అహ్మద్, సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు నిమ్మగడ్డ అచ్యుతరామయ్య వైద్య సేవలందించారు. ప్రత్యేక వాహనంలో తణుకు, పైడిపర్రు ప్రాంతాల్లోని ఆరుగురు వృద్ధుల ఇళ్లకు వెళ్లి వైద్య సేవలందించారు. సభ్యులు గోదావరి మాణిక్యాలరావు ఆర్థిక సహకారంతో ఉచితంగా మందులు అందజేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు అల్లూరి కరుణాకరచౌదరి తెలిపారు. ఉచిత వైద్యసేవలు అవసరమైన వారు 99853 43530, 90592 90717 నంబర్లలో సంప్రదించాలని కోరారు.సంఘ కోశాధికారి అర్జి భాస్కరరావు, సభ్యులు గిరిజాల నాగేశ్వరరావు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కడప జిల్లా కార్మిక నేతలకు కృతజ్ఞతలు



ఏఐటీయూసీ నేతలతో కుంచనపల్లి గ్రామస్తులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): తాడేపల్లిగూడెంలో నిర్వహిస్తున్న ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు హాజరైన కడప జిల్లా కార్మిక నేతలకు తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామస్తులు ఆదివారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో కృతజ్ఞతలు తెలిపారు. కుంచనపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు దేబరిక సురేష్ రాడ్ బెండింగ్ పనుల కోసం కడప జిల్లా పోరుమామిళ్ల సమీపంలోని ఒక గ్రామానికి వెళ్లగా అక్కడ ఆయన పాము కాటుకు గురయ్యారు. సురేష్‌ను ఆసుపత్రికి తీసుకెళుతుండగా దారిలోనే మృతి చెందారు. మృతి చెందిన విషయంను తెలుసుకున్న తాడేపల్లిగూడేనికి చెందిన ఏఐటీయూసీ నాయకులు డి.సోమసుందర్, పోలిరాతి ఆదినారాయణలు కడప జిల్లాకు చెందిన ఏఐటీయూసీ నాయకులు ఎల్.నాగసుబ్బారెడ్డి, మద్దిలేటి, పి.మస్తాన్‌లకు విషయాన్ని తెలిపా రు. అక్కడ ఏఐటీయూసీ నాయకులు సురేష్ శవ పంచనామా, మృతదేహాన్ని తాడేపల్లిగూడేనికి తరలించడం, కాంట్రాక్టర్ నుంచి కార్మికుని కుటుంబానికి పరిహారం ఇప్పించేందుకు అండగా నిలిచారు. ఏఐటీయూసీ కౌన్సి ల్ సమావేశాలకు కడప జిల్లా నాయకులు తాడేపల్లిగూడెం రాగా వారికి కుంచనపల్లి గ్రామస్తులు చుక్క నాని, యోనా, గవరయ్య, శ్రీను, సంజయ్, బాబీ, పండు, నాగబాబు, శివ, చిన్న, రాజు, రాజేష్, ప్రభు, బి.శ్రీను, తాడేపల్లి రాజు, ఎం.శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.